## ఆత్మసంభంధమైన కట్టడపురాయి నెం: 140.

# ఒక ఆత్మసంభంధమైన వాతావరణమును సృజించుము

## (Create a Spiritual Atmosphere)

మీ సహనము సకలజనులకు తెలియబడనియ్యుడి, ప్రభువు సమీపముగా ఉన్నాడు. దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్ధనా విజ్ఞాపనల చేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసు క్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును. మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను. ఉండిన యెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి ఖ్యాతిగలవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, వాటి మీద ధ్యానముంచుకొనుడి." (ఫిలిప్పీ 4:5-8).

నీకై నీవుగా, ఒక చిన్న సృష్టికర్తవై యున్నావని, నీకు తెలుసా? నీకు అది తెలుసా? నిశ్చయముగా. నీవు సరిగ్గా వారిచుట్టూ యుండుటకు ఇష్టపడే ప్రజలను నీవు ప్రేమిస్తావు. అది ఎందుకో నీకు తెలియదు. సరిగ్గా ఆ విధమైన ప్రేమకలిగిన వ్యక్తి. నీవు అది చూసి యున్నావా? సరిగ్గా, అక్కడ అలాంటి వారు, వారి చుట్టూ నీవు యుండుటకు ఇష్టపడతావు. వారు జీవించే జీవితము ద్వారా, వారు మాట్లాడే విధానము ద్వారా, వారి సంభాషణద్వారా, వారు ఆ విధమైన వాతావరణాన్ని సృజిస్తారు.

అలాగైతే, నీవు వారిని చూసియున్నావు. ప్రతిసారి, నీవు వారిని తప్పించు కొంటావు. ఎల్లవేళలా, వారు ఎవరినిగూర్చొ ఏదో చెడుగును గూర్చి మాట్లాడతారు. వారు అక్కడ యున్న ఎవరినిగూర్చో విమర్శ చేస్తూయుంటారు. ఇప్పుడు అతను లోపలయున్నాడు. అతడు ఈ మనిషి గురించి మాట్లాడతాడు. వాళ్ళు చేసే దంతా మురికి ముచ్చట్లు చెప్పటం, లేక ఏదో స్త్రీల గురించి మాట్లాడటం లేక అలాటిది ఏదో చెపుతారు. వారి చుట్టూ యుండటానికి నీవు అసహ్యపడతావు. చూడండి? వారు దానిని సృజిస్తారు. చూడటానికి చక్కని మంచి ప్రజలు, అయితే వారు అలాటి వాతావరణాన్ని సృష్టిస్తారు.

నీవు మాట్లాడే విషయాలు, నీవు చేసేపనులు, నీ చర్యలు, నీవాలోచించే విషయములు, ఒక వాతావరణాన్ని సృష్టిస్తాయి. (1)

ప్రేమ కొరకు ప్రపంచము చనిపోవుచున్నది, ప్రేమ కొరకు సంఘము చనిపోవు చున్నది. యేసు అన్నాడు, "మీరు లోకమునకు ఉప్పుయై యున్నారు." (మత్తయి 5:13). ఉప్పు దాని సారమును పోగొట్టు కొంటే, మనుషుల చేత త్రొక్కబడుటకే గాని మరిదేనికిని పనికిరాదు. అలాగునే సంఘము, దేవుని ప్రేమ యొక్క దైవిక ప్రత్యక్షతను పోగొట్టుకొంటే, అది వెక్కిరింతలుగా, ఒక కొమ్మగా, మరియు ప్రపంచమునకు ఒక అడ్డు బండగా మారుతుంది (1 యోహాను 4:7-8,16). ఇప్పుడు, అక్కడ సంఘము చేయవలసిన పని ఒక్కటే యున్నది. ఎవరైనా క్రీస్తులోనికి రావాలని నీవు కోరినట్లైతే, నీవు ఉప్పుగా యుండుము. ఉప్పు దాహమును కలిగిస్తుంది, నీవు ఉప్పుగాయుండు, మరియు ప్రపంచము దప్పిగొంటుంది. అది నిజము.

ఏలయనగా మనిషి, అతడు ఒక దేవుని బిడ్డయై యున్నట్లైతే, ఒక భావములో అతడు ఒక సూక్ష్మమైన సృష్టికర్తయైయున్నాడు. కారణము దేవుని యొక్క ఆత్మ అతనిలో యున్నది. ఆయన అతనిని నియంత్రణ చేస్తాడు. ఆయన అతనిని నడిపిస్తాడు. అయితే ఇలాంటి కొన్ని కార్యములలోనికి నేను మిమ్మును వెళ్ళనిస్తాను, దైవికప్రేమ అనగా ఏమిటి.. ఇప్పుడు వినండి, పౌలు అన్నాడు, "భాషలైనను నిలిచిపోవును, ప్రవచనములైనను నిరర్థ మగును, ప్రేమ ఎన్నడూ తప్పిపోదు". (1 కొరింథీ 13:8-12), ఈ సూచనలన్నీ ఎక్కడున్నాయి.... క్రీస్తు విరోధి బైబిలులోని ఏ సూచననైనా ఉత్పత్తి చేయగలడు, కాని ప్రేమను ఉత్పత్తి చేయలేడు. ప్రేమను గూర్చి అతనికి అక్కడ ఏమియు లేదు. ఓ, ఒక విధమైన నటించే ప్రేమను నీవు కలిగియుండగలవు. అక్కడ రెండు రకములైన ప్రేమలున్నవి. అక్కడ మానవ ప్రేమ అని పిలువబడు ఒక ప్రేమయున్నది లేక అది గ్రీకు భాషలో "ఫెలియో", ప్రేమగా పిలవబడుతుంది. మరియు దైవిక ప్రేమలో, ఆగాపే ప్రేమయున్నది. అగాపే ప్రేమ అనగా దైవిక ప్రేమయై యున్నది. మరియు దైవిక ప్రేమనీలో యున్నప్పుడు నీ జీవితములో ఒక తేడా కనిపిస్తుంది. మరియు దానిని ప్రతి ఒక్కరూ గుర్తిస్తారు. అది నిజము. నీవు ఒక క్రైస్తవుడిగా జీవిస్తావు. ఒక క్రైస్తవుని వలె నీవు ప్రవర్తిస్తావు, ఒక క్రైస్తవునివలె నీవు నడుస్తావు, మరియు నీ పూర్తి పద్ధతి దేవుని యొక్క బైబిలుతో సమయోచితంగా నడుస్తుంది.

అది ఏమిటి? అది ప్రజల మీద వారి చుట్టూ యున్న, వారు సృజించిన వారి వాతావరణమై యున్నది. వారు సంపూర్ణముగా ప్రేమతో యున్నట్లైతే. నటించే విశ్వాసము కాదు, కాని నిజమైన ప్రేమ, నీవు దానిని సృశించగలవు. వారు క్రైస్తవులలై యున్నారని నీకు తెలుసు. వారు నీతో కరచాలనము చేసి, "యోహాను, నీను నీ స్నేహితుడును", అంటారు. నీవు దానిని సృశించగలవు. (3)

చూడు, నీవు నీచుట్టూ ఒక వాతావరణమును సృజించు సృష్టికర్తవై యున్నావు, "అది లోపల యున్న నీ ఆత్మను బట్టి, నీ కై నీవుగా నీ సొంతగుణమును నీవు తయారుచేసి యున్నావు. (4) ఇప్పుడు, అది ఒక సహజాతీతమైన కార్యమైయున్నది ఇప్పుడు, ప్రభువు యొక్క సన్నిధి దిగివచ్చినపుడు, అది విశ్వాసము కొరకు ఒక వాతావరణాన్ని సృజిస్తుంది..

ఇప్పుడు, నీవు తప్పక ఒక వాతావరణమును సృష్టించవలెను. నీ విశ్వాసము దానిని చేస్తుంది. వారందరూ మేడగదిలో ఒకే మనస్సుతో యుండిరి, అప్పుడు అకస్మాత్తుగా బలముగా వీదు సుడిగాలి వంటి శబ్దము పరలోకము నుండి వచ్చింది, అదే సరియైన వాతావరణము (అ॥కా॥ 2:1-4) ఏదైనా చేయుటకు అది ఒక వాతావరణమును తీసుకొంటుంది.

మనము దానిని విద్య ద్వారా ప్రయత్నించాము. దానిని సంస్థగా మార్చాము, మరియు మనము అలాగుచేసినప్పుడు, మనము వేషదారులుగా బయటకు ఓడిపోయాము, అది మార్గములో చేయబడరాదు. అది దేవుడు ఉద్దేశించినట్లుగా జరిగించ బడవలసి యున్నది, మనలో పటయున్న ఆత్మ, దాని సన్నిధి యొక్క ఫలమును ఫలించుచున్నది. అది దేవుని యొక్క ప్రణాళికయై యున్నది. అది ఎన్నడూ మార్చబడదు. (8)

మరొక విషయమును మీరు గమనించాలని నేను కోరుచును. ఓ, నేను ప్రకృతిని గూర్చి మాట్లాడగోరుచున్నాను. పావురము, నీకు తెలుసా, నీవు పావురము స్నానము చేయుటను నీవు చూడలేవు. ఎందుచేత? అతడు చేయవలసిన పనిలేదు. అతడు లోపల ఒక నూనెను కలిగియున్నాడు, అది వాడి ఈ కలగుండా వెళ్ళి, ఎల్లవేళలా అతనిని శుభ్రముగా యుంచుతుంది. ఒక నిజమైన సంఘము ఆ విధముగానే

యున్నది, అది దానిగూర్చి దీనిని గూర్చి, లేక మరొక దానిని గూర్చి, పైకి స్నానము చేయవలసిన పనిలేదు. కాని అవిలోపట పరిశుద్ధమైన నూనెను కలిగియున్నవి, ప్రతి విశ్వాసి, అదేమనగా లోక కార్యములనుండి, అది వారిని శుభ్రముగా యుంచుతుంది. ఒక విశ్వాసిలోపలయున్న పరిశుద్ధాత్మ, అతనిని శుభ్రముగా యుంచుతుంది. అతడు బయట శుభ్రము చేయుట కాదు, కాని అది లోపటనుండి బయటకు వస్తుంది. (1 కొరింథీ 6:9-11బీ యోహాను 15:3) ఆమెన్..

అనేక మంది అంటారు, "నేను పలానా ఫలానిది చెప్పాలి, నేను వెళ్ళి ఒక ఒప్పుకోలు చేయాలి. నేను దీనిని చెయ్యాలి." కాని మీకు తెలుసా, లోపటయున్న పరిశుద్ధాత్మ. అన్ని వేళల నూనెతో పనిచేస్తుంది. అదేప్రాయశిత్తము, విశ్వాసిని శుభ్రముగా యుంచుతుంది. (రోమా " 5:8-11) కాగా ఇప్పుడు క్రీస్తు యేసు నందున్న వారికి ఏ శిక్షా విధియు లేదు, శరీరము ననుసరించక, ఆత్మను అనుసరించియే నడుచుకొనువారు". (రోమా 8:1) (9)

ఇప్పుడు, ఈ దినమున మనము పునరుర్థానము చెందియున్నాము (ఎఫెసీ 2:4-7), దేవుని యొక్క కార్యముల మీద మనము ఎలాంటి సమయమును కలిగి యుండగలమో? " ఏలయనగా మనము పునరుత్థానము చెందియున్నాము. "ఎవరిని ముందుగా ఎరిగెనో, వారిని ఆయన పిలిచెను; ఎవరిని పిలిచెనో, ఆయన వారిని నీతి మంతులుగా తీర్చెను, ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో, వారిని మహిమ పర్చెను (రోమా 8:28-30). అలాగైతే మనమిప్పుడు పునరుత్థానము చెందాము.

మనము లోపల నుండి బయటకు పునరుద్ధానము చెందాము, బయట నుండి లోపలకు కాదు, ఓ, నీవు గమనించావా, ఈ మార్గమును బయట ముద్రించ లేదు. కాని లోపల ముద్రించబడినాము. ఓ, అయ్యో, సంఘము దానిని చూడ గలిగినట్లైతే, చూడండి, మనము బయట ముద్రించబడలేదు; మనము లోపల ముద్రించ బడ్డాము (ఎఫెసీ. 1:13-14). ఆ రోజులలో పాపము దేవునికి అసహ్యముగా ఉండెను, మరియు దానిని తీసివేయుటకు అక్కడ వినియోగము లేకుండెను, మనము దాని నుండి దూరముగా ముద్రించబడ్డాము. ఇప్పుడు, అది రెండుగా చీల్చబడినప్పుడు, (మత్తయి 27:51-53), ఆ ముద్ర, పాపప్రాయచిత్తము

ద్వారా, “ఇప్పుడు మనము లోనికి బాప్తిస్మము పొంది, లోనికి ముద్రించబడ్డాము. మనము పునరుద్ధానము. చెందాము. మనము ఇప్పుడు పునరుత్థానము చెందము, ఇది వరకే పునరుద్ధానము చెందాము. (కొలస్సీ 3:1-4), నీకు ఎలా తెలుసు? బైబిలు ఆ రీతిగా చెప్పింది. ఆమెన్. ఇప్పుడు మనము పునరుత్థానము చెంది యున్నాము. ఇప్పుడు మనము ఆత్మ సంభంధమైన పునరుత్థానములో, ఆయనతో తిరిగి లేచి యున్నాము. “బ్రతికించబడుట” అను మాటకు భావము ఏమిటి? “”బ్రతికించబడుట”, అనగా పునరుత్థానము (రోమా 8:11) అది సత్యము. ఇప్పుడు మనము ఇదివరకే పునరుత్థానము చెంది, క్రీస్తుయేసుతో పరలోకపు స్థలములలో కూర్చొండి యున్నాము. (ఎఫెసీ 2:1-6), ఈస్టర్ ముద్రను అనుభవించుచున్నాము. ఆమెన్. అదే దేవుని యొక్క నిజమైన ఈస్టర్ ముద్రయై యున్నది. మనము ఎలాగు? ఒకే ఆత్మద్వారా మన మందరము ఒకే శరీరములోనికి బాప్తిస్మము పొంది, నిత్యత్వమంతటా ముద్రించ బడ్డాము (ఎఫెసీ 4:30). ఇప్పుడు ఆత్మ సంభంధముగా మనము తిరిగి లేపబడ్డాము, మనము దేనినుండి లేచాము? పాపపు జీవితము నుండి లేచాము, ఒకప్పుడు మనము పాపులము, మరియులోక సంభంధమైన కార్యములను ప్రేమించాము. (10)

వారి యొక్క స్వభావము లోపట నుండి బయటకు, తప్పక వేరుగా వుండాలి. భాహ్య ప్రదర్శనక బాహ్య ప్రత్యక్షత కాదు, కాని అంతరంగమందున్న సజీవ దేవుని ఆత్మ, ఆ వ్యక్తిని ఒక నూతన సృష్టిగా చేస్తుంది, అది అతని యొక్క లేక ఆమెయొక్క హృదయమును, దేవుని యెదుట దీనులుగా తగ్గిస్తుంది. (11)

(హెబ్రీ 10:1-2లో) అది మనకు చెపుతుంది, అదేమనగా ఆరాధకుడు ఒక్కసారి శుద్ధి చేయబడిన తరువాత, అతనికి పాపము యొక్క జ్ఞప్తి ఎంతమాత్రము ఉండదు, లేక మరొక మాటలో, పాపము యొక్క కొర్కె ఇక ఎంతమాత్రమును ఉండదు. సమస్తము అతని నుండి  వెళ్ళిపోయింది.

ప్రతిరోజు నీవు పాపము చేయవలసిన పనిలేదు. నీవు ఈ కార్యములను చేయవలసిన పనిలేదు. నీవు దానిని చేయు కారణమేమనగా, నీవు బుద్ధిపూర్వకముగా దానిని చేయగోరుచున్నావు. బుద్ధి పూర్వకముగా నీవు దానిని చేయుటకు కారణమేమనగా, నీవు ఎన్నడూ నీకై నీవు చనిపోయి యుండలేదు (యోహాను

12:24-26), ఓ, సోదరుడా, అది కాలిపోయేటట్లు నిన్ను చేస్తుంది, కాని అది నీకు మంచిది. నీవు నీ కైనీవు చనిపోయినపుడు, అప్పుడు నీవు ఒక క్రొత్త సృష్టిగా మారావు (గలతీ 2:19-21), అప్పుడు ఆ కార్యములన్నియు వెళ్ళిపోయినవి. నీవు వాటిని కలిగియుండక మునుపు, అవి కలిగియున్నట్లుగా నీవు నటించినట్లైతే, మొన్నటి దినమున నేను చెప్పియున్నట్లుగా, ఒక నల్లపక్షి దాని రెక్కలలో, నెమలి ఈ కలను ఉంచుకొన్నట్లుగా వుంటుంది. అది అంటుంది, "నీవు చూడు, నేను ఒక నెమలి పక్షిని". వాడుకాదు. ఎ అది ఏదోవాడు తనలో గ్రుచ్చుకొన్నాడు. అది లోపల నుండి బయటకు ఎదగవలసియున్నది.

ఆ విధముగానే పరిశుద్ధాత్ముడున్నాడు. ఏదో అది నీవు అలుకుటకాదు, అలాటిది ఏదోకాదు. అది ఒక నూతన జన్మమైయున్నది (యోహాను 3:3-5), నీవు తప్పక తిరిగి జన్మించవలసియున్నది. పరిశుద్ధాత్మ యొక్క ఈ సద్గుణములు, నీలోపట నుండి బయటకు రావలసియున్నది (2 పేతురు 1:3-11). లోకము, పాపము, జుట్టు కత్తిరించుట, దేవునియొక్క వాక్యమునకు వ్యతిరేకముగా బయటకు వచ్చినపుడు, అది చూపునదేమనగా పరిశుద్ధాత్ముడు 'అక్కడలేదు. అది తిన్నని ఋజువై యున్నది.

ఇప్పుడు నీవంటావు, "బ్రెన్హాం సోదరుడా, మేము తప్పక భాషలతో మాట్లాడాలి? పరిపూర్ణముగా. అది దేవుని యొక్క వరములై యున్నవి (1 కొరింథీ 12:4-11). ఆ దేవుని యొక్క వరములు, వారిలో ఈ సద్గుణములు లేకుండా, అవి అవిశ్వానికి ఒక అభ్యంతర పరచుబండగా వుంటాయి. అది దేవుని చేత అంగీకరించబడదు. ఇది మొదటగా యుండవలసి యున్నది. నీవు విశ్వాసము, సద్గుణము, జ్ఞానము, ఆశానిగ్రహము, సహనము, దైవభక్తి, మరియు సహోదర ప్రేమను కలిగి యున్నప్పుడు, అప్పుడు పరిశుద్ధాత్ముడు క్రిందికి దిగివచ్చి నిన్ను ఒక భాగము ముద్రిస్తాడు, సంఘ యుగములు ఒక భాగము ముద్రించబడినట్లుగానే (2 పేతురు 1:3-11). వధువును సిద్ధపర్చిన విధానములోనే, "ఆయన వ్యక్తిని ఆయన సిద్ధపరుస్తాడు, ఆదాము ప్రక్క నుండి ప్రక్కటెముకను తీసిహవ్వను తయారు చేసినట్లుగానే, అదే పదార్థముతో తయారుచేయ బడుతుంది. నీవు మొదటిగా కలిగి యుండవలసిన విషయములు ఇక్కడ యున్నవి. నీవు వాటిని అనుకరణ చేయలేవు. నీవు వాటిని నటించలేవు. వారు తప్పక దేవుడు పంపిన, దేవుని ద్వారా జన్మించినవారై యుండాలి. అనుకరణ కేవలము గంధరగోళమునకు కారణమవుతుంది.

అదే నేను చెప్పినట్లుగా యున్నది. ఒక రాబందు పావురపు ఈకలను తన రెక్కలలో గ్రుచ్చుకొని, ఒక పావురముతో కూర్చొని, ఇలా చెపితే, “చూడు, నేను ఒక పావురాన్ని!” వాడు పావురము కాదు. వాడు ఒక రాబందు. ఒక నల్లపక్షి, నెమలి ఈకెలను తన రెక్కలలో పెట్టుకొని, ఇలా చప్పుచున్నది. చూడండి. అది ఆ ఈకలను తన రెక్కలలో గ్రుచ్చుకొన్నది.

కాని అది లోపలనుండి బయటకు రావలసియున్నది, మరియు అది క్రైస్తవ్యమును ఉత్పత్తి చేస్తుంది; దేవుడు, పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా (ఎఫెసీ 3:20బీ అం1:8) (13) ఒక మనిషి దేవుని నుండి పుట్టి యున్నట్లైతే, సంఘము యొక్క గంట మ్రోగుతున్నప్పుడు, నీవు దాని నుండి దూరముగా యుండలేవు. అక్కడ నీ అంతరంగములో ఏదో బయటకు పిలుస్తున్నది. కరడు కరడును పిలుచు చున్నది. నీవు తప్పక వెళ్ళాలి ఆమెన్, సోదరుడా, నీవు ఇక్కడ సరికావాలి. ఆ ఆత్మ ఇంకనూ అక్కడ లోకమును ఆరాధిస్తున్నట్లైతే, దేవుని యొక్క ప్రేమ కనీసము నీలో లేదు (1 యోహాను 2:15-17).

అది లోకమును ద్వేషించి, దేవుని ప్రేమించినట్లైతే, నీవు కార్డు మీద సంతకము పెట్టి, సంఘము లోనికి వెళ్ళి ప్రతిజ్ఞలు చేయవలసిన పనిలేదు. తలుపులు తెరవబడినపుడు నీవు అక్కడ యుంటావు. నీవు దానినుండి దూరముగా వుండవు. నీ అంతరంగములో యున్న ఏదో నిన్ను లాగుచున్నది. నీవు రాకుండా యుండటానికి సహాయము చేయలేవు. అది సత్యము. అది ఏదో ఇక్కడ సంభవిస్తుంది. అది ఒక జన్మయై యున్నది. ఈ దినమున సంఘమునకు అవసరమైనది అదియే. ఆ పాత శరీర సంబంధమైన ఆదాము, ఆరాము యొక్క స్వభావము ఆ మనిషిలో చనిపోవు వరకు, అతడు ఇంకను ఒక పాపియై యున్నాడు (1 పేతురు 1:22-23) ఎంతో తరచుగా అతడు సంఘమునకు వెళ్ళవచ్చు అతడు తన పేరును సంఘ పుస్తకములో వ్రాయవచ్చు. ఆ కార్యములు అతనిలో యున్నంతకాలము, అతను ఇంకనూ దేవునితో వరుసలో లేదు. ఆమెన్.

ఆ కారణమును బట్టియే మనము పట్టుదలను కలిగిలేము, కారణము అది ప్రేమ హీనతయై యున్నది, దేవుని ప్రేమ కొరతగా యున్నది తె౹౹త౹౹దారుడు. (రోమా 5:5; 1 యోహాను 4:16) దేవుని యొక్క ప్రేమయే పట్టుదలను కలిగిస్తుంది.

దేవుడు నీలో యున్నట్లైతే, నీలోపల యున్న ఆనవాలు, అప్పుడు నీవు ఈ కాలము యొక్క పరిస్థితులను, ప్రజలు పాపములో తేలి ఆడుటను చూస్తావు, అరినిన్ను వీడని పట్టుదలలోనికి నెట్టుతుంది అది నెట్టుతుందని నేను నమ్ముతాను. 'అబ్రహాము లింకన్, అతడు పెద్దవాడగువరకు బైబిలు మరియు... యాత్రికుని ప్రయాణము తప్ప, అతనికి ఏ ఇతర పుస్తకము లేదని, నేను నమ్ముతాను. మీరు చూడండి. ఎలాంటి గుణశీలమును అది మలచినదో (15) కొంచెము మీ ఇంటిలోనికి నన్ను వెళ్ళనివ్వండి, నీవు ఏరకమైన చిత్రములను నీవు నీ గోడలమీద కలిగి యున్నావో నేను చూస్తాను (2 కొరింథీ 3:18) నీ గృహమునకు లేక నీ ఇంటికి నన్ను వెళ్ళనిచ్చి, ఏరకమైన సంగీతమును నీవు వినుచున్నావో నన్ను చూడనిమ్ము చూడండి? నీవు ఏమి చదువుతావో, నీవు ఏదిచూస్తానో, అప్పుడు నీ అంతరంగములో ఏమున్నదో నేను చక్కగా చెప్పగలను, చూడండి, కారణము అది దాని మీద భుజిస్తుంది. చూడండి? ఓ, గృహమును ఎక్కువ ప్రేమగా తయారు చేసినట్లైతే, పిల్లలు ఇంటినుండి పారిపోరు. వారికి ఎక్కువ వాటిని సిద్దము చేయండి, అప్పుడువారు ఎంతో స్వాగతముతో, గృహము నొద్ద చక్కగా యుంటారు; గృహము ఎక్కడ యున్నదో, అప్పుడు వారు, కనీసము ఇంటికి వచ్చువరకు ఆగలేరు. ఆ విధముగానే గృహము-తప్పక యుండవలసి యున్నది.

ఆ విధానములోనే క్రీస్తును ఒప్పుకొను ప్రజలతో యున్నది. వారిలో అనేక మంది క్రైస్తవులుగా కనబడతారు, క్రైస్తవుల వలె ప్రవర్తించుటకు ప్రయత్నము చేస్తారు, కాని నీ అంతరంగములో క్రీస్తు యుండవలసియున్నది. అదే ప్రత్యక్ష పర్చబడిన వాక్యము, లేనిచో అది ఎన్నడూ ఒక నిజమైన బైబిలునమ్ము క్రైస్తవుడిగా అది నిన్ను చేయదు. అది ఎల్లప్పుడు ఏదో సంఘశాఖ పరమైనదిగా యుంటుంది. అది జీవించలేదు. కారణమేమనగా అది జీవించుటకు అక్కడ దానిలో జీవము లేదు. (17).

వారిలో కొందరు బహుశ ఈలాగు చెప్పవచ్చు. బాగుంది, బ్రెన్హాం సోదరుడా, నేను బ్రతకనని వైద్యుడు నాకు చెప్పాడు. నేను చనిపోబోవుచున్నాను. దానిని గూర్చి కాదు మనము మాట్లాడుచున్నది. అది భౌతికమైన విషయము. చూడండి? దానిలో దేని వైపుచూసినా, నీవు ఎన్నడూ జీవించవు, కాని నీవు తప్పక దేవుడు చేసిన వాగ్దానమును నమ్మవలసి యున్నది. అదే వాగ్దానము (కీర్తనలు 16:8-9) చూడండి,

నీ అంతరంగములో..... ఈ బయట పాపమున్నది. నీకు అది తెలుసా? నీ దేహము పాపమై యున్నదని నీకు తెలుసా? ఆకారణమును బట్టియే దానిని పరిపూర్ణముగా చేయుటకు ప్రయత్నమ ంచేయవద్దు, అది పాపమై యున్నది (రోమా 7:18–25), అది నీకు తెలుసా? అది పాపములో పుట్టి, అతిక్రమములో రూపు దిద్దబడి, అబద్దము లాడుచు లోకములోనికి వచ్చింది (కీర్తన 51:5; రోమా. 3:4). (18)

నీవు ఈ జీవితములో యున్నంతకాలము, నీవు అతుక్కొనే వాడవుగా, ఒక శరీర స్వభావమును కలిగియుంటావు, అది నీవు జీవించినంతకాలము నిన్ను బాధిస్తుంది, కాని నీ అంతరంగములో, నీవు తిరిగి జన్మించి యున్నావు (1 పేతురు 1:23) నీవు తిరిగి లేపబడినపుడు, నీవు క్రీస్తు యొక్క పోలికలో యుంటావు. పాప మంతయూ నీనుండి వెళ్ళిపోతుంది. (1 యోహాను 3:2; ఫిలిప్పీ 3:20–21; కొలస్సీ 3:1–4) చూడండి? అదే సంగతి. (19)

ఓ, నీవు అనవాలును పొందినట్లైతే, నీచుట్టు ఒక శక్తిని, ఒక ఆత్మను నీవు సృష్టిస్తావు. ఆ ప్రకారము నీవు నడుస్తున్నప్పుడు, నీవు ఒక క్రైస్తవుడవై యున్నావని ప్రజలు తెలుసుకొంటారు. ఎ నీవు వారికి ఏదైనా చెప్పాలని, వారు నీపట్ల ప్రేమను కలిగి యుంటారు. నీవ మాటను వారు నమ్ముతారు. నీవు ఏమిచెపితే, దానిని వారు పట్టుకొని యుంటారు. చూడండి? అది అంతే. ఆనవాలును అన్వయించి, అప్పుడు దానితో నడుపుము,

సమ్మికతో, పరిగణలోనికి తీసుకొని, అది సంభవించబోవుచున్నదని చివరకు ఎరిగినవాడవై, అప్పుడు ఎలాటి ప్రేమతో అనగా, ప్రార్థనలో దానిని అన్వయించుము. అంతవరకే. అది సహాయము చేయబోవుచున్నదని, నమ్మికతో దానిని అన్వయించుము, ఆ బిడ్డతో నీవు మాట్లాడినపుడు, నీవు నీభర్తతో మాట్లాడినపుడు, నీభార్యతో మాట్లాడినపుడు, నీ ప్రియులతో మాట్లాడినపుడు, అది సహాయము చేయబోవు చున్నదని నమ్ముము. అక్కడ సరిగ్గా నిలబడి, "ప్రభువా, వారు నీ వారని నేను వాదిస్తున్నాను. వారు నావారై యున్నారు. ఎప్రభువా, నీ కొరకు నేను వారిని తెచ్చుచున్నాను.

దానిని అన్వయించుము మరియు నీ చుట్టూ ఆ వాతావరణమును సృజించుము. అప్పుడు వారు తిన్నగా దానిలోనికి ప్రవేశిస్తారు. నీ ఇంటివారిని నీ

సొత్తుగా వాదించుము. ఇప్పుడే నీవు దానిని తప్పక చెయ్యాలి. ఇది సాయంకాలపు సమయమైయున్నది. నీవు దీర్ఘకాలము నుండి వింటూయున్నావు, ఇప్పుడు ఇది సాయంకాలపు సమయమై యున్నది. ఇప్పుడు ఇది అన్వయించు సమయమై యున్నది. ఈ దినములలో ఒకదినమునయున్నది. ఇప్పుడు ఇది అన్వయించు సమయమై యున్నది. ఈ దినములలో ఒక దినమున కోపాగ్ని తాకుతుంది, ఇప్పుడు అది చాలా ఆలశ్యమై పోతుంది. నమ్మికముతో ఆనవాలును 'అన్వయించుము. (13)

ఇప్పుడు, ఏయితర పవిత్రగ్రంథము కంటే, బైబిలు ఒక భిన్నమైన గ్రంథమై యున్నది. బైబిలు వంటి గ్రంథము అక్కడలేదు.. గ్రంథము అక్కడలేదు.. కారణమేమనగా బైబిల్, వాక్యరూపములో యున్నదేవుడై యున్నాడు. ఒక మాట అనగా, వ్యక్తపర్చబడిన ఒక తలంపు దేవుని యొక్క ఆలోచన దానిని వ్యక్తపర్చింది. ప్రవక్తల ద్వారా ఆయన మాటలు, మరియు వారు బైబిలును వ్రాశారు, అది వాక్యరూపములో యున్నది. యేసు దానిని "ఒక విత్తనము" అని పిలిచాడు. ఏవిత్తనమైనా అది సరియైన వాతావరణములో, సరియైన పరిస్థితిలో, దాని జాతిని అది ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రవచన గ్రంథము, భవిష్యత్తులోని సంఘటనలను ముందుగా తెలియచేస్తున్నది. ఇప్పుడు ఈ గ్రంథము యేసుక్రీస్తు యొక్క పూర్తి ప్రత్యక్షతను కలిగియున్నది. నీవు దానికి ఏదియు కలపకూడదు లేక దాని నుండి ఏదియు తీసివేయకూడదు, మరియు ప్రతి ప్రత్యక్షత దాని నుండి రావలసియున్నది. చూడండి, అది తప్పక వాక్యముగా యుండవలసి యున్నది. (14)

Reference:

[1] "is Your Life Worthy of the Gospel?" (63-0630E), par. 151

[2] "Divine Love"(57-0305), par. E14-18

[3] "Love"(57-0519E), par E15-16. E17-18. E23 [4] "Be Not Afraid, it is 1" (62-0629), par. E44

[5] "India Trip Report" (57-01268), par. E26-27

[6] "The Oddball" (64-0531), par. 11-12

[7] "Show Us The Father" (61-0521), par. E6]

[8] "The Queen of Sheba" (61-0219), par. E38

[9] "It Wasn't So From The Beginning (60-1127M), par. E7-8

[10]"it is I, Be Not Afraid" (60-0329), par. E19-20

[11)"Awakening Jesus" (63-0117), par. 24

[12]"Identification" (63-0123), par 40-42

[13]"Token" (63-0901M), par. 373-375

[14]"Modern Events Are Made Clear By Prophecy" (65-1206), par 46

Spiritual Building-Stone No. 53 (New 2017) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg. Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P.,Pin -521 230.
Cell: 8919519207 email: dkattupalli@gmail.com